



APTEL/25/A5250

మన రాజధాని
# రక్షణ
నిజం మా బలం

ఎడిటర్ నరేంద్ర




గుంటూరు సంపుటి -1 సంచిక -97 పేజీలు-4 శనివారం 15 ఆగస్టు 2026 వెల4/-






APTEL/25/A5250

మన రాజధాని

# రక్షణ

నిజం మా బలం

ఎడిటర్ నరేంద్ర

# దేశ విభజనతో ఎన్నో జీవితాలు చిన్నాభిన్నం

## పార్టిషన్ హారర్స్ రిమెంబరెన్స్ డే'పై మోడీ



02

**న్యూఢిల్లీ,ఆగస్ట్14):**దేశ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆ విభజన కారణంగా నష్టపోయిన బాధితుల ధైర్యాన్ని ప్రధాని కొనియాడారు. ప్రతి ఏటా స్వాతంత్య్ర దినోత్సవానికి ముందు రోజున భారత ప్రభుత్వం 'పార్టిషన్ హారర్స్ రిమెంబరెన్స్ డే'ను నిర్వహిస్తోంది. దేశ విభజన, సామూహిక వలసల అనంతరం జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి గుర్తుగా 2021 నుంచి కేంద్రం దీనిని పాటిస్తోంది. ఈ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసింది. ఎన్నో కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి.

# ముువ్వన్నెల వెలుగుల్లో అమరావతి



వివరాలు 2వ పేజీలో

స్వాతంత్ర్య సంబురాల వేళ అమ రావతి మువ్వన్నెల కాంతుల్లో మెరిసి పోతోంది. అసెంబ్లీ, సచివాలయ భవనా లు జాతీయ పతాక రంగుల విద్యుత్ దీపాలతో సరికొత్త శోభను సంతరిం చుకున్నాయి. రహదారులు, సెంట్రల్ పార్క్ వెలుగులతో రాజధాని పండుగ వాతావరణాన్ని తల పిస్తోంది. లోక్‌భవన్, ప్రకాశం బ్యారేజ్, ఉ ండవల్లి గుహలకూ విద్యుత్ అలంకరణలు చేపట్టి దేశభక్తి సందేశాన్ని చాటారు.



**స్వాతంత్ర్య వేడుకలకు సర్వాంగ సుందరంగా రాజధాని**

# పోలవరం పరుగులు.. వెలిగొండకు రూ.600 కోట్లు

- 36 ప్రాజెక్టులకు నెలవారీ వర్క్ ప్రోగ్రెస్..
- విశాఖ డేటా సెంటర్లకు 3 టీఎంసీల గోదావరి జలాలు

పోలవరం పనులు వేగం పుంజుకున్నాయి.. వెలిగొండ నిర్వాసితులకు పరిహారం అందుతోంది.. విశాఖ డేటా సెంటర్లకు గోదావరి జలాల బాట పడుతోంది. రాష్ట్రంలో 36 ప్రాధాన్య ప్రాజెక్టులకు నెలవారీ ప్రగతి ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 2027 మార్చికల్లా పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు సాగుతున్నాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.





వివరాలు 2వ పేజీలో

# అలర్ట్ గా ఉండండి.

## పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ప్రాధాన్యత

- వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ
- నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి
- డేటా సెంటర్లకు నీటి సీటి సరఫరాపై దుష్ప్రచారం
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం
- జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు





వివరాలు 2వ పేజీలో

## ఆర్థిక స్వాతంత్ర్యానికి 'స్త్రీ శక్తి' బాట

ఉచిత బస్సు ప్రయాణానికి ఏడాది

- ఇప్పటికి 87 కోట్ల ప్రయాణాలు... సగటున రోజుకు 24 లక్షలు
- 'స్త్రీ శక్తికి సంవత్సరం- రెట్టింపైన ఆత్మగౌరవం' పేరుతో రేపు రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలు
- మహిళలతో రేపు ప్రత్యేకంగా భేటీ కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



# చక్రవర్తి సేవలు చిరస్మరణీయం

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్

అమరావతి రక్షణ న్యూస్

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తికి ఘనంగా వీడ్కోలు పలికారు. పదవీ విరమణ చేయనున్న సందర్భంగా హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ఆధ్వర్యంలో ఫుల్ బెంచ్ సమక్షంలో వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ లీసా గిల్ మాట్లాడుతూ.. జస్టిస్ చక్రవర్తి నిబద్ధత కలిగిన న్యాయమూర్తిగా సేవలందించారని కొనియాడారు. తన పదవీకాలంలో పలు కీలక తీర్పులు వెలువరించారని పేర్కొన్నారు. సత్యం కంప్యూటర్స్ కుంభకోణం కేసులో ప్రత్యేక సీబీఐ కోర్టు న్యాయమూర్తిగా చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ప్రధాన

మిగతా 2 లో

## సేవకు జాతీయపురస్కారం



02

రెండు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించిన ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ అసిస్టెంట్ కమాండెంట్ (డీఎస్పీ) సయ్యద్ మహబూబ్ బాషా ప్రతిష్టాత్మక 'ఇండియన్ పోలీస్ మెడల్'కు ఎంపికయ్యారు. విధి నిర్వహణలో అంకితభావం, నిబద్ధత, నిజాయితీ, వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించినందుకు భారత ప్రభుత్వం ఈ జాతీయ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది.

## సభా సమావేశాలకు పటిష్ట భద్రత



02

పెండింగ్ ప్రశ్నలకు సత్వర సమాధానాలు.. సభ్యుల సమస్యల పరిష్కారానికి ఆదేశాలు


# జాతీయ పతాకానికి గౌరవం తప్పనిసరి

ఫ్లాగ్ కోడ్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి



02

# అలర్ట్ గా ఉండండి.



అమరావతి, ఆగస్టు 14:

రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జల వనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగు నీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక, జలధార- జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు జల వనరుల శాఖ సీఎంకు తెలియచేసింది. ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు శరవేగంగా చేపట్టామని వివరించారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు గోదావరికి వచ్చినా ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రహదారులతో పాటు డ్యామ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులు కూడా చేపట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్ ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి కల్లా విశాఖ వరకూ ఎడమ కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈలోగా అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిని నింపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పోలవరం కుడి ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు. రెండు కాలువలకూ మంచి పేర్లను సూచించాలని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవటంతో పాటు పర్యాటకం గానూ తీర్చిదిద్దాలన్నారు.

**డేటా సెంటర్లకు 3.5 టీఎంసీల నీరు చాలు...**డేటా సెంటర్లకు నీటి అవసరాలపై కొందరు లేనిపోని విమర్శలు చేస్తున్నారని.. మొత్తంగా వాటికి 3.5 టీఎంసీల నీరే సరిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో తాగు నీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆ తదుపరి పారిశ్రామిక అవసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ సీజన్ లో ఆరు తడి పంటలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగేలా జల ధార- జల హారతి పనుల్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుష్కలంగా నీటి వనరులు ఉన్న రాష్ట్రంగా గోదావరి నీటిని అటు ఉత్తరాంధ్రకు, ఇటు కృష్ణా డెల్టా ప్రాంతానికి అవసరమైనంత మేర నీరు తీసుకునే ఆస్కారం ఉందన్నారు. విశాఖ నుంచి అమరావతి వరకూ అంతర్గత జల రవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల శాఖ ఆధీనంలో ఉన్న భూముల్ని సద్వినియోగం చేసుకునే అవకాశాలను అధ్యయనం చేయాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయటంతో పాటు నిర్వాసితుల సమస్యల్ని కూడా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోకా పూర్తి చేయాలన్నారు. దీనికోసం నెల వారీ లక్ష్యాలను నిర్దేశించు కోవాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఆయకట్టుకు నీరిచ్చే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ, సీఈలు హాజరయ్యారు.

# ఆర్థిక స్వాతంత్ర్యానికి 'స్త్రీ శక్తి' బాట

అమరావతి, రక్షణ న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఆర్థిక సాధికారతకు 'స్త్రీ శక్తి' పథకం కొత్త అర్థాన్ని తీసుకొచ్చింది. సరిగ్గా ఏడాది క్రితం ఆగస్టు 15న ఈ పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తూ వారి రోజువారీ ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గిస్తోంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా, ఎన్నిసార్లయినా పరిమితులు లేకుండా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడంతో మహిళల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభం నాటి నుంచి ఇప్పటి వరకు 87 కోట్ల ప్రయాణాలను వివిధ వర్గాల మహిళలు చేశారు. మహిళల ప్రయాణానికి ప్రభుత్వం రోజుకు రూ.8.53 కోట్లను సబ్సిడీగా అందిస్తోంది. పథకం అమల్లోకి వచ్చిన ఏడాది కాలంలో ఇప్పటివరకు రూ.3,095 కోట్లు ఈ పథకం కోసం ప్రభుత్వం ఖర్చు పెట్టింది.

**ఆర్టీసీలో 76 శాతం బస్సులకు వర్తింపు...**ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, పల్లెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ.. ఇలా ఐదు కేటగిరీల బస్సుల్లో స్త్రీ శక్తి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. మొత్తం 9,978 ఆర్టీసీ బస్సుల్లో 76 శాతం బస్సులు .. అంటే 7,631 బస్సులను ఈ పథకానికి వినియోగిస్తున్నారు. ఆలయాలకు నడిపే ప్రత్యేక బస్సు సర్వీసుల్లోనూ ఈ సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. స్త్రీ శక్తి పథకం రాకముందు ఆర్టీసీ బస్సుల్లో మహిళల వాటా 40 శాతం ఉండగా.. ఇప్పుడు అది 62 శాతానికి పెరిగింది. రోజువారీ మహిళా ప్రయాణికుల సంఖ్య కూడా 9.47 లక్షల నుంచి 24 లక్షలకు చేరుకుంది. పథకం అమలవుతున్న బస్సుల్లో ఆక్యుపెన్సీ 93 శాతానికి చేరింది.

**చిరు వ్యాపారలకు ఊతం.. తగ్గిన రోడ్ ప్రమాదాలు...**స్త్రీ శక్తి పథకం ద్వారా కేవలం ప్రయాణ ఖర్చును తగ్గించడం మాత్రమే కాకుండా.. మహిళలకు విద్య, ఉపాధి, వైద్యం, వ్యాపారం, ఇతర అవసరాలకు ఉపయోగపడుతోంది. కాలేజీలకు వెళ్లే వారికి, చిరు వ్యాపారం నిమిత్తం ఒక ఊరి నుంచి మరొక ఊరు వెళ్లేవారికి, దైవ దర్శనాలకు వెళ్లేవారికి ఎంతగానో ఉపయోగపడుతోంది. ఆధార్ కార్డును చూపిస్తే రాష్ట్ర సరిహద్దులో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఇదే తరహా పథకాన్ని 4 కేటగిరి బస్సుల్లోనే అమలు చేస్తున్నారు. కాగా ఏపీలో 5 రకాల బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. మరోవైపు ఈ పథకం అమలు చేసిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని అధికారులు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. చాలా మంది షేర్ ఆటోలు, వ్యక్తిగత వాహనాల ద్వారా ప్రయాణాలను తగ్గించుకుని ఆర్టీసీ బస్సులు ఎక్కుతుండడంతో ప్రమాదాల సంఖ్య కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గినట్టు అంచనా.

**మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి..**పథకం ప్రవేశపెట్టి ఏడాదైన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మహిళలతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. "స్త్రీ శక్తికి సంవత్సరం- రెట్టింపైన ఆత్మగౌరవం" పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం చేపట్టనున్నారు. రాజధాని పరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవాల కార్యక్రమం అనంతరం "స్త్రీ శక్తికి సంవత్సరం- రెట్టింపైన ఆత్మగౌరవం" కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. పరేడ్ గ్రౌండ్ నుంచి సీఎం క్యాంప్ కార్యాలయం వరకు స్త్రీశక్తి లబ్ధిదారులతో కలిసి బస్సులో ముఖ్యమంత్రి ప్రయాణించనున్నారు. క్యాంప్ కార్యాలయంలో మహిళలతో కలిసి హై-టీలో పాల్గొననున్నారు. పథకం అమలవుతున్న తీరు... కలుగుతున్న లబ్ధి వంటి అంశాలపై మహిళలతో మాట్లాడి.. వారి అభిప్రాయాలు తెలుసుకోనున్నారు.

# పోలవరం పరుగులు.. వెలిగొండకు రూ.600 కోట్లు

అమరావతి రక్షణ న్యూస్

: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పనులను నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం సివిల్ పనులు 90 శాతం పూర్తయ్యాయని, మొత్తం ప్రాజెక్టు పనులు 77 శాతం పూర్తయ్యాయని వెల్లడించారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రాజెక్టుల పురోగతిపై వివరాలు వెల్లడించారు.పోలవరం భూసేకరణ 94 శాతం పూర్తికాగా, పునరావాస, పునరావాస పరిహారం ప్రక్రియలో నిర్వాసితుల తరలింపు 52 శాతం పూర్తయిందన్నారు. మిగిలిన ఆర్‌అండ్‌ఆర్, భూసేకరణ, కాలనీల నిర్మాణ పనులను డిసెంబరుకల్లా పూర్తి చేసేలా షెడ్యూల్ రూపొందించామని చెప్పారు. వాస్తవానికి పోలవరం పూర్తి గడువు 2027 డిసెంబరు అయినప్పటికీ.. పుష్కరాల నేపథ్యంలో అదే ఏడాది మార్చికల్లా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.పోలవరం ఈసీఆర్ఎఫ్ పనుల్లో గ్యాప్-1 48 శాతం, గ్యాప్-2 పనులు 36 శాతం పూర్తయ్యాయని మంత్రి వెల్లడించారు. 14 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిన సమయంలోనూ పనులు ఆగకుండా కొనసాగడంపై సీఎం అభినందించారని చెప్పారు. గండిపోచమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల మనోభావాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు.పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులపైనా మంత్రి కీలక వివరాలు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1,500-1,800 కోట్ల వరకు ఖర్చు చేసి కీలక పనులు చేపట్టిందన్నారు. 11 చోట్ల జాతీయ రహదారుల క్రాసింగ్‌లతో పాటు పంపా, తాండవ, ఏలేరు, వరాహ నదుల వద్ద క్లిష్టమైన పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ నెలాఖరుకల్లా ఎల్‌ఎంసీ ద్వారా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు.విశాఖలో రానున్న డేటా సెంటర్లకు ఏడాదికి సుమారు 3 టీఎంసీల నీరు అవసరమవుతుందని, ఆ నీటిని పోలవరం ఎడమ కాలువ ద్వారా అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు.మూడు దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు పనులను కూడా వేగవంతం చేశామని మంత్రి తెలిపారు. ఈ నెల 25 నాటికి హెడ్ రెగ్యులేటర్లు, టన్నెల్ లైనింగ్, ఫీడర్ కాలువ తదితర పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. టన్నెల్-2లో చిక్కుకున్న టన్నెల్ బోరింగ్ మిషన్ నుంచి 1,900 టన్నుల ఇనుములో 1,500 టన్నులు తొలగించామని, మిగిలిన 400 టన్నులను కూడా తొలగించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.వెలిగొండ నిర్వాసితులకు గతంలో విడుదల చేసిన రూ.318 కోట్లకు అదనంగా మిగిలిన రూ.600 కోట్లను ఈ నెల 24లోగా షెడ్యూల్ ప్రకారం అందించాలని సీఎం నిర్ణయించారని చెప్పారు. నిర్వాసితుల చిన్నచిన్న సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్రంలోని 36 ప్రాధాన్య ప్రాజెక్టుల కోసం ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించి, ప్రతి నెలా వర్క్ ప్రోగ్రెస్ నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారని మంత్రి తెలిపారు. ఐడీసీ లిఫ్ట్ పథకాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని, పనిచేయని లిఫ్టులను ప్రభుత్వం మరమ్మతు చేసి పదేళ్లపాటు నిర్వహణ బాధ్యతలు చేపట్టేలా నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.ఎల్‌నినో, సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. 2027 జూన్ వరకు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. తాగునీటి అవసరాలు తీరిన తర్వాత మిగిలిన నీటిని ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించాలని జిల్లాల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## జాతీయ పతాకానికి గౌరవం తప్పనిసరి

**అమరావతి రక్షణ న్యూస్:** భారత జాతీయ పతాక ఔన్నత్యం, గౌరవం కాపాడేలా 'ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా--2002', 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్ యాక్ట్--1971' నిబంధనలను కచ్చితంగా పాటించాలని కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది. 2021, 2022లో సవరించిన ఫ్లాగ్ కోడ్ నిబంధనలను కూడా అమలు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలకు స్పష్టం చేసింది.జాతీయ పతాకం దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీక అని పేర్కొన్న కేంద్రం.. దానికి ఎల్లప్పుడూ గౌరవప్రదమైన స్థానం కల్పించాలని సూచించింది. పతాకాన్ని ఎగురవేయడం, ప్రదర్శించడం, వినియోగించడంపై ప్రజలు, ప్రభుత్వ సంస్థల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తెలిపింది.

కాగితపు జెండాలను పడేయొద్దు

జాతీయ, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల సందర్భంగా కాగితంతో తయారు చేసిన జాతీయ పతాకాలను ఎగురవేయవచ్చని కేంద్రం తెలిపింది. అయితే కార్యక్రమాలు ముగిసిన తర్వాత వాటిని నేలపై పడేయడం, విసిరేయడం లేదా నిర్లక్ష్యంగా వదిలేయడం చేయరాదని స్పష్టం చేసింది. జాతీయ పతాక ఔన్నత్యానికి భంగం కలగకుండా గౌరవప్రదంగా పారవేయాలని సూచించింది.

పతాక ప్రదర్శనలో ఇవీ కీలకం...2021 డిసెంబరు 30 సవరణ ప్రకారం చేతితో వడికిన, చేతితో నేసిన లేదా యంత్రంతో తయారు చేసిన కాటన్, పాలిస్టర్, ఉన్ని, సిల్క్ ఖాదీ బంటింగ్‌తో జాతీయ పతాకాన్ని తయారు చేయవచ్చు. ప్రజలు, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థలు అన్ని రోజుల్లోనూ పతాకాన్ని ఎగురవేయవచ్చు. అయితే జాతీయ పతాక గౌరవం, ఔన్నత్యానికి భంగం కలగకుండా చూసుకోవాలి.2022 జూలై 19 సవరణ ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో లేదా ఇళ్లపై జాతీయ పతాకాన్ని పగలు, రాత్రి కూడా ప్రదర్శించవచ్చు. పతాకం దీర్ఘచతురస్రాకారంలో ఉండాలి. పొడవు, వెడల్పు నిష్పత్తి 3:2గా ఉండాలి.చిరిగిన, దెబ్బతిన్న, నలిగిన లేదా అస్తవ్యస్తంగా ఉన్న జాతీయ పతాకాన్ని ప్రదర్శించరాదు. ఒకే జెండా స్తంభంపై జాతీయ పతాకంతో పాటు మరే ఇతర పతాకాన్ని ఎగురవేయకూడదు. జాతీయ పతాకం కంటే పైన లేదా దాని మీదుగా మరే ఇతర జెండా, బంటింగ్‌ను ఉంచరాదు.

వాహనాలపై పరిమితులు/...ఫ్లాగ్ కోడ్‌లో నిర్దేశించిన హోదాల్లో ఉన్న ప్రముఖుల వాహనాలు మినహా ఇతర వాహనాలపై జాతీయ పతాకాన్ని ఎగురవేయరాదు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్లు తదితర ప్రముఖుల వాహనాలకు మాత్రమే నిబంధనల ప్రకారం అనుమతి ఉంది.జాతీయ పతాకం దేశ గౌరవానికి, ప్రజల ఐక్యతకు, ఆశలు--ఆకాంక్షలకు ప్రతీకని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రతి ఒక్కరూ దాని పవిత్రత, ఔన్నత్యం, గౌరవాన్ని కాపాడేలా ఫ్లాగ్ కోడ్ నిబంధనలను పాటించాలని సూచించింది.

# మువ్వన్నెల వెలుగుల్లో అమరావతి

అమరావతి: రక్షణ బ్యూరో...

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అమరావతి ముస్తాబైంది. రాజధానిలోని అసెంబ్లీ, సచివాలయ భవనాలు మువ్వన్నెల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబై చూపరులను ఆకట్టుకుంటున్నాయి. సచివాలయంలోని ఐదు భవనాలపై జాతీయ పతాకంలోని కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులను ప్రతిబింబించేలా ప్రత్యేక విద్యుత్ అలంకరణలు చేపట్టారు. అసెంబ్లీ భవనాన్నీ వివిధ రంగుల దీపాలతో తీర్చిదిద్దడంతో రాత్రివేళ విద్యుత్ కాంతుల్లో మెరిసిపోతోంది. అసెంబ్లీ, సచివాలయ ప్రాంగణాల్లోని రహదారులకు ఇరువైపులా, సెంట్రల్ పార్కులో ఏర్పాటు చేసిన ప్రత్యేక దీపాలు పండుగ వాతావరణాన్ని మరింత పెంచుతున్నాయి.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజధాని పరిధిలోని కీలక భవనాలు, చారిత్రక కట్టడాలకూ విద్యుత్ అలంకరణ చేశారు. విజయవాడలోని లోక్‌భవన్, ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, ప్రకాశం బ్యారేజ్, ఉండవల్లి గుహలు తదితర ప్రాంతాలు మువ్వన్నెల వెలుగులతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. రాత్రి వేళ ఈ భవనాలపై ప్రతిబింబిస్తున్న జాతీయ పతాక రంగులు దేశభక్తిని చాటుతున్నాయి.మరోవైపు శనివారం రాష్ట్రంలోని కీలక రాజ్యాంగ సంస్థల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర శాసన మండలి ప్రాంగణంలో ఉదయం 7.45 గంటలకు మండలి అధ్యక్షుడు కొయ్యే మోషేన్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. అనంతరం రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో ఉదయం 8 గంటలకు జరిగే వేడుకల్లో సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు.రాష్ట్ర సచివాలయంలోని మొదటి భవనం వద్ద ఉదయం 7.30 గంటలకు స్వాతంత్ర్య వేడుకలు జరగనున్నాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. నేలపాడులోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు.ఒకవైపు రాజధాని భవనాలు మువ్వన్నెల విద్యుత్ కాంతులతో మెరిసిపోతుండగా.. మరోవైపు కీలక ప్రభుత్వ, రాజ్యాంగ సంస్థల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలకు ఏర్పాట్లు పూర్తవడంతో అమరావతిలో స్వాతంత్ర్య దినోత్సవ సందడి నెలకొంది. దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా సాగనున్న వేడుకలకు రాజధాని సర్వాంగ సుందరంగా సిద్ధమైంది.

# చక్రవర్తి సేవలు చిరస్మరణీయం

మొదటి పేజీ తరువాయి

నిందితుడితో పాటు మరో పది మందికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ కీలక తీర్పు వెలువరించారని తెలిపారు. సివిల్, క్రిమినల్, ప్రభుత్వ ఉద్యోగుల దుష్ప్రవర్తనకు సంబంధించిన అనేక కేసులను ఆయన విచారించారని చెప్పారు.

1988లో న్యాయవాదిగా ప్రస్థానం...తూర్పుగోదావరి జిల్లా కందులపాలెంలో బి.పాపారాయ చౌదరి, విజయలక్ష్మి దంపతులకు 1964లో జస్టిస్ చక్రవర్తి జన్మించారు. తామరపల్లి, గంగవరంలో ప్రాథమిక, హైస్కూల్ విద్యను పూర్తి చేశారు. రాజమహేంద్రవరంలోని జీవీకేఎంలా కళాశాల నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 1988లో కాకినాడ బార్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. 1994లో ఏపీ జ్యుడీషియల్ సర్వీసెస్‌కు ఎంపికై జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు చేపట్టారు.వివిధ హోదాల్లో సమర్థంగా విధులు నిర్వర్తించి జిల్లా, సెషన్స్ జడ్జిగా సేవలందించారు. 2024 మార్చిలో హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని జస్టిస్ లీసా గిల్ ఆకాంక్షించారు.

సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు...జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి మాట్లాడుతూ.. తన ఉద్యోగ ప్రస్థానంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి దశ నుంచి న్యాయవాదిగా, న్యాయమూర్తిగా ఎదిగే క్రమంలో మార్గనిర్దేశం చేసిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.అదనపు సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభునాథ్ వాసిరెడ్డి తదితరులు జస్టిస్ చక్రవర్తికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో తమకున్న అనుభవాలను గుర్తుచేసుకున్నారు.కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, న్యాయవాదులు, రిజిస్ట్రార్లు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# సేవకు జాతీయపురస్కారం

మొదటి పేజీ తరువాయి

అమరావతి రక్షణ న్యూస్:

రెండు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించిన ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ అసిస్టెంట్ కమాండెంట్ (డీఎస్పీ) సయ్యద్ మహబూబ్ బాషా ప్రతిష్టాత్మక 'ఇండియన్ పోలీస్ మెడల్'కు ఎంపికయ్యారు. విధి నిర్వహణలో అంకితభావం, నిబద్ధత, నిజాయితీ, వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించినందుకు భారత ప్రభుత్వం ఈ జాతీయ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది.సయ్యద్ మహబూబ్ బాషా 1998లో పోలీస్ శాఖలో చేరారు. ప్రజారక్షణ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సంస్థాగత శ్రేష్ఠతకు అంకితమై విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఏపీ పోలీస్ అకాడమీలో అసిస్టెంట్ కమాండెంట్ / డీఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తూ పోలీసు అధికారుల శిక్షణ, పరిపాలనా వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.

**28 ఏళ్ల సేవకు గుర్తింపు...**28 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఆయన కనబరిచిన క్రమశిక్షణ, సమర్థవంతమైన నాయకత్వం, కర్తవ్యనిష్ఠ, వృత్తి నైపుణ్యానికి ఈ జాతీయ పురస్కారం నిదర్శనంగా నిలిచింది. గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోనున్న 'ఇండియన్ పోలీస్ మెడల్' ఆయన దీర్ఘకాలిక పోలీస్ సేవలకు దక్కిన సముచిత గౌరవంగా అధికారులు పేర్కొన్నారు.ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఏపీ పోలీస్ అకాడమీ సీనియర్ అధికారులు, తోటి సహోద్యోగులు, సిబ్బంది, పోలీస్ ఉన్నతాధికారులు, మిత్రులు సయ్యద్ మహబూబ్ బాషాకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో దేశ సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# సభా సమావేశాలకు పటిష్ట భద్రత

**అమరావతి రక్షణ న్యూస్:** ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్న ఆంధ్రప్రదేశ్ శాసన మండలి, శాసన సభ సమావేశాలను ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలని శాసన మండలి అధ్యక్షుడు కొయ్యే మోషేను రాజు, శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చింతకాయల అధికారులను ఆదేశించారు. సమావేశాల నిర్వహణ, సభ్యులకు అందించాల్సిన సేవలు, శాంతిభద్రతలు, పోలీస్ బందోబస్తుపై అధికారులతో సమీక్షించారు.

పెండింగ్ ప్రశ్నలకు సత్వర సమాధానాలు,,,సభ్యులు అడిగిన ప్రశ్నలకు నిర్ణీత సమయంలో స్పష్టమైన, సమగ్ర సమాధానాలు అందేలా పటిష్టమైన సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలను సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.

సభా హామీల అమలుపై నిఘా/...సభలో మంత్రులు, శాఖల తరఫున ఇచ్చే హామీలను నిర్ణీత కాలవ్యవధిలో అమలు చేసేలా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. హామీల స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షించే విధానం ఉండాలని స్పష్టం చేశారు.

సభ్యుల బిల్లులు.. పింఛన్లపై దృష్టి...సభ్యుల పెండింగ్ మెడికల్ బిల్లులను సత్వరమే పరిష్కరించి అర్హత కలిగిన క్లెయిమ్‌లకు చెల్లింపులు చేయాలని ఆదేశించారు. సభ్యుల పింఛను పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా త్వరితగతిన పరిశీలించి అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.

డిజిటల్ పాస్ స్కానింగ్ తప్పనిసరి...సభా సమావేశాల సందర్భంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు డీజీపీ మధుసూదన రెడ్డిని స్పీకర్ ఆదేశించారు. ఈసారి డిజిటల్ పాస్‌ల విధానం అమలు చేస్తున్నందున పాస్‌లను తప్పనిసరిగా స్కాన్ చేసి, ధ్రువీకరణ అనంతరం మాత్రమే సభా ప్రాంగణాల్లోకి అనుమతించాలని సూచించారు.

భద్రతపై అప్రమత్తంగా..'మన సభ--జన సభ' కార్యక్రమం నేపథ్యంలో సందర్శకుల ప్రవేశం, వాహనాల రాకపోకలు, పార్కింగ్, భద్రతా తనిఖీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పీకర్ ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రతా లోపాలు, గ్యాప్‌లను ముందుగానే గుర్తించి సరిదిద్దాలని సూచించారు.సచివాలయం, శాసన మండలి, శాసన సభ ప్రాంగణాల చుట్టూ పటిష్టమైన పోలీస్ బందోబస్తుతో పాటు సీసీటీవీలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు.సమీక్షల్లో శాసన సభ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణరాజు, శాసన సభ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, సీఎం సెక్యూరిటీ ఎస్పీ భద్రయ్య, జాయింట్ సెక్రటరీ విజయరాజు, డిప్యూటీ సెక్రటరీ వనితా రాణి తదితరులు పాల్గొన్నారు.


FLASH OVERSEAS
THE VISA PEOPLE
ADMISSIONS OPEN
2026-27
UK
Canada
Australia
New Zealand
Europe
STUDY ABROAD WITH CONFIDENCE
Your Trusted Partner for Global Education
OUR SERVICES
FREE Career Counselling
University Admissions
Scholarship Guidance
Student Visa Assistance
IELTS / PTE Coaching Guidance
Education Loan Support
Pre & Post Departure Support
Complete Documentation Support
Transparent & Reliable Process
Your Dream. Our Guidance. Global Success!
POPULAR COURSES
Engineering & Technology
Business & Management
Computer Science & IT
Health Sciences
Hospitality & Tourism
Arts & Design
NO PROCESSING FEE
LIMITED PERIOD OFFER
CALL NOW
818599 7507
7093675434
VISIT US
www.flashoversea.com
OUR BRANCHES
Guntur | Bapatla
Visakhapatnam | Hyderabad
Chairman : NARENDRA
CEO : JHANSI
Your Future. Our Commitment.